# పరాజయం

మైత్రిశ్రీ



నడుస్తున్నాడు. నడుస్తున్నా అది విజయమోపరాజయమో, ఆ గ్రామంగా అలా నడుస్తూనే వున్నాడు. ఆ నడకలో గంభీరమైన జమీందారు కొడుకు తన స్వంత జమీనంతా పరీక్షిస్తున్నట్టుంది. వ వాలకం చూస్తే లేతగడ్డం. ఒత్తుగా పెరిగి చింపిరపందరగా పడుతున్న జుట్టులో దాక్కున్న ముఖం. చేతిలో కాగితాల సైలు, చొక్కా జేబులో పక్క పైకి పడుతున్న కాగితాల బొత్తిలు, ఇప్పు లేక జారిపోయే కక్కుతున్న పెన్ను, ఇలా కారా పేపుల కోసం ఎత్తిన ప్రత్యేకమైన అవతారంలా వుంది.

కళ్ళు ఆకాశంలో ఏదో వెదుకుతున్నాయి. కాళ్ళు బజార్లో ముందుకి సాగిపోతున్నాయి.

ఉన్నట్టుండి కాళ్ళకేదో బ్రేకులా తగిలి తూలి గభాలున పడ్డాడు.

ఎవరి సానుభూతీ పొందలేక ఆక్కడ్నించి నిమ్మదిగా తనే లేచాడు

కుంటుతూ నడుస్తుండగా మొరాయించుకుంటూ వచ్చింది ఓ కుక్క. ఎదురుగా ఆగిన కారు దగ్గరగా వచ్చితలెక్కెత్తాడు,

అక్కడ గ్రామఫోను రికార్డుల కంపెనీ వుంది. సిల్కు చీరల్లో వున్న ఐదుగురు అమ్మాయిలు బేరంచేస్తున్నారు.

తలదించి నిట్టూరుస్తూ ప్రక్కనేవున్న అరుగుమీదకు వెళ్ళి చతికిలపడ్డాడు. దారిలో అమ్ముకునే వాడివద్ద వేరుశెనక్కాయలు కొని ఓపిగ్గా వలిచి ఒక్కొక్కటీ తింటూ గతాన్ని నెమరు వేస్తున్నాడు.

కిలకిల నవ్వులు వినిపిస్తేఅటు చూశాడు. వాళ్లే తనకి బాగా తెలిసివున్న వాళ్లే.... తనని చూపిస్తూ కొంటిగా, ఒకరికొకరు తనకు వినిపించాలనే మాట్లాడుకుంటున్నారు.

"కుమారీ అడుగోనేవ్! నీ ప్రేమ పిచ్చోడు. చూడు, చూడు. అంటూ ఒకావిడ చూపించింది.

కుమారి నిర్లక్ష్యంగా "ఎవడు వాడా? పోనీలే పిచ్చివెధవ! చూస్తే వెంబడిబడతాడేమో" అంది,

ఒకావిడ "వీడితోనేనా నువ్వు నాటకాలు వేశావుటే?" అనగానే.

మరొకావిడ "వీడు నాటకాలు కూడా వేస్తాడుటే? అన్నట్టు కవిత్వం గూడా చెప్తాడటగా?" అంది.

కుమారి త్రిప్పుకుంటూ "డ్యాన్సులు కూడా చేస్తాడు తెలీదూ?" అంది.

ఒకావిడ "మరీ వికారిలా వున్నాడే? ఓహో ఈ కుమారీదేని వారి ఆరాధనలో పడి వారి మెదడ్లోని నట్లు లూజయ్యాయి కాబోలు" అంది.

ఆ షాపులో ఫోను బాగుచేస్తున్న ఒక తను నవ్వుతూ "ఇలాతీసుకురండి బిగించి బాగుచేద్దాం" అన్నాడు.

ఆమాటకు అందరూ పగలబడినవ్వారు. మళ్ళీ మరొకరు "భలే భలే అదిగాదే మజ్నూ-దేవదాస్ పాత్రల్ని నటించేందుకు, యదార్థంగానే రిహార్సల్స్‌చేస్తున్నాడేమో" అన్నారు.

"అయితే మరి వీడికి డబ్బేదీ? కాస్త చెప్పవే కుమారీ విందాం?"

"అ! వాళ్ళ పాతకొంప అమ్మేసిన బాపతు వుందిలే నాలుగు వేలు. అదికాస్తా ఆఖరు చేసి ఫకీరయ్యాడు."

"ఐతే ఎవరూ లేరా ఇతనికి?"

"లేకేం వీడితో వున్నన్నాళ్లూ వాడి తండ్రి విసుగెత్తి పాపం పరలోకంలోకి పారిపోయాడు. వాడన్నగారు ఓ బడి పంతులుగా వున్నాడు. ఇక అక్కడికి పోయిందాళ్ళ ముసలి తల్లి ...."

"కాదు మరీ ముదిరిన వెలుక్కి వెన్ను పుట్టదూ? అలాగే, ఆ పోయేకాలం, ముసలాళ్ళకిపుట్టి, వాళ్ళ గౌరవం కాస్తా తీస్తున్నాడు."

"పైగా వీడికి నాటకాలూ, కవిత్వాలూ డాన్సులూను సిగ్గులేకపోతే సరి."

"అన్నీ వదిలేసినాడికింకా సిగ్గేమిటి? కాని, కుమారీ మరి వీడు ఎలా బ్రతకడం? ఆ తల్లితోపాటు వాడి అన్నే ఇంత పిండా కూడు పారేస్తాడా?"

"వీకి మొహంకూడా చూడరు. మరి అప్రతిష్టకదూ? ఇక బంధువులందరికీ వీడంటే మంట. పైగా వాళ్ళని తనే వదిలేశానంటాడట? తన భావాల్లోనే వాళ్లు మెలగాలనీ పేచీ అట? ఇలా వీడు ఫకీరయినా వాళ్ళని మారుస్తానంటూ — సంఘాలూ సంస్కారాలూ మాత్రం మానలేదు."

"మరి నీతో నాటకాలేశాడంటారు. అప్పుడూ ఇలానే వుండే వాడా?"

"ఆ నాకేదో నాటకాలు వేయాలని సరదా వుండేదిలే! అదీగాక పిచ్చికుక్కలా ఇంటిచుట్టూ తిరిగితే; తెలియక ఎప్పుడో ధాతనామ సంవత్సరంలో ఒకటి రెండు సార్లు ఆడివుంటాను. తరువాత పిచ్చాడని తెలిసి ఇంటికూడా రానివ్వకుండా తరిమేశాను." అంటూ కుమారి కుర్చీలో కూలబడింది.

"భలే కథేనే సాగదు కానీ లోకాన్ని పాపం చక్రంలా తిప్పుదామనుకుంటాడు." అంటూనే ఒకామె చేయి గిరగిరా త్రిప్పబోయి అక్కడే టేబిల్‌మీదున్న మేగజైన్ క్రిందపడేశింది.

"అదుగో సీరియల్ వచ్చే వారంనుండి ప్రారంభిస్తారట చూడవే ఏదో రాశారూ" అంటూ ఒకావిడ క్రిందబడి తెరిచివున్న మేగ్‌జైన్ చూపించింది.

అందరికళ్ళూ దానిమీద పడ్డాయి. ఒకరు అందుకుని చదవడం మొదలెట్టారు.

"అభ్యుదయ కవిరాజుగారు వ్రాసిన నీతి మంతులు అనే గొప్ప నాటకం వచ్చే వారం నుండి సీరియల్‌గా ప్రకటిస్తున్నందుకు సంతోషిస్తున్నాం. ఇందులో గల ప్రతి వ్యక్తి, చదువుతున్న ప్రతి వ్యక్తి హృదయంలోనూ జొరబడడం వలన

దాగి, నిలవవున్న అథర్మ ప్రవృత్తికి తగుల్తుంది ఎదురు ప్రశ్న.

ఉదాహరణకు కొన్ని పాత్రల్ని వివరిస్తున్నాం గమనించండి.

కమల: అనేకములైన ఘోర మానవ రోగాలకు పుట్టినిల్లయి, మనుజులను సమూలంగా నాశనం చేయకలిగే రక్త కణాల్ని. ప్రపంచ సౌభాగ్యానికి బొమ్మ గొమ్మలయిన, నవ యువకులకు పంచి పెడుతున్న వెలయాలి,

కాని ఆ వ్యక్తి అందరి తలలోని మాణిక్యమై, గొప్పవారన దగిన ప్రతివారి చేతా మన్ననలను పొందుతున్న అభిమాని.

నిర్మల: గొప్ప ఉద్యోగస్తుని భార్య. పతివ్రత అనదగిన అర్ధాంగి. అనే లోకానికి తెలిసింది. కాని అనేకమంది మర్యాదస్తులనదగిన వాళ్ళతోనే, బహు రహస్యంగా తన పశువాంఛలను తీర్చుకునే వ్యభిచారి.... ఐనా ఆమెను కులట అని అనడానికి సంఘానికి గుండెల్లేవు.

ఆమె భర్త భార్య ఎదుట ఎంత అమాయకుడయినా వారి గుండెల్ని తన కున్న అధికార హోదాతో నిలువునా చీల్చేయగలడు.

సుశీల: పెళ్ళింకా కాని జమీందారు గారి కూతురు. ఉన్నత విద్యాభ్యాసం చేస్తూ, సద్గుణశీల అంటే ఇలా వుండాలని తననే ఒక ఉదాహరణివ్వగలదు.

కాని తన స్వార్థం కోసం, ప్రణయం కోసం కొంతమంది సుందరులయిన నవ యువకుల్ని ఆకర్షించిన నెరజాణ!

తీరా విషమ సమస్యలు సంభవించే సరికి తనకైన మాతృత్వాన్ని - అతని, ప్రణయాన్ని కూడా విచ్ఛిన్నం చేయ గలదు,

ఆ విరహాని కోర్వలేకా, ఆమెతో సరితూగే ఆర్థిక స్తోమిత లేకా, బాధపడే అమాయక బీద ప్రేమికులు, కొందరు చేసుకున్నారు పాపం - ఆత్మహత్యలు,

ఇవి ఎవరికి తెలియని నూతన ప్రియునితో ఆమె మాత్రం తీర్చుకుంటుంది ప్రేమ దాహం.

రాధ: సంస్కారాలు సంఘంలో జరగాలనీ, అందుకు మెగవాళ్ళు కీలుబొమ్మలు గాతమను చేస్తున్నారనీ, విడాకులు వర్ధిల్లాలనీ, వితంతు వివాహాలు జరగాలని లెక్చర్లిస్తూ గెండె ఆగి చచ్చాడనే నెపంతో తన హోదాకు తగని భర్తయైన పల్లెటూరి రైతుని విషంతో పరలోకం పంపి వితంతువయిన తను; ఆ కృషికి ఇలా అంకితమైన ఆదర్శ మహిళ!

గోపీ: అమాయరురాలయిన భార్యను అనుమానంతో హత్యచేసి, దూర దేశం నుండి తప్పించుకు వచ్చినా, రాధ సవతి



తమ్ముడుగా తిరుగుతూన్న టాక్సీడ్రైవర్ అనే లోకానికితెలుసు,

కాని తెర వెనక మాత్రం గోపాల కృష్ణునిగా ప్రణయరాధతో విలాసవిహారం

రాజ్యం: బీదింటి పిల్ల అనీ ఆమె తండ్రి బ్రాకెట్లాడుతూ ఈమె పేరులో వేస్తే అమె అదృష్టంవల్ల కొన్ని వేల రూపాయలు వచ్చాయనీ, దాంతో మేడలు కట్టాడనీ మాత్రమే లోకానికి తెలిసిందల్లా.

కాని డబ్బుగల నవ యువకుల ప్రాపకాన్ని సంపాయించి, ప్రేమ పేరుతో ఈ తురుతో మోసం చేయిస్తూ కులటగా గడించిందని ఎవరికీ తెలియదు.

ఒకవేళ తెలిసినవాళ్ళు అరిచినా వాళ్ల గొంతులు నొక్కే రౌడీలకు కనకాన్నే కరగించి సారాగా పోయించగల స్తోమత వుంది.

రాము: పైకి యిలా బుద్ధిమంతులుగా చెలామణీ అవుతున్న వారిచేతా స్వజాతీయులచేతా వెలివేయ బడ్డాడు.

కమల వంటివాళ్లను సంస్కరించడానికి అహర్నిశలూ కృషి చేస్తూంటాడు. అందువలన గౌరవమూ, శ్రమా నాశనమై బికారిలా తిరుగుతున్న పిచ్చివాడు.

సంస్కారవంతమైన స్నేహితులను గాచేయాలని నమ్మి, ఎదురు దెబ్బలుతిన్న భగ్నహృదయుడు,

అచ్చు వేయించుకోలేని ఆతని వ్రాత ప్రతులు, ఎన్నో కాజేయబడి మార్కెట్లో పప్పు బెల్లాలకు అమ్మబడ్డాయి,

ఇలాంటి యదార్థ పాత్రలు గలిగిన మహత్తర నాటకం మా పాఠకులకు అందిస్తున్నాం.

* * *

చదవడం ఆగేసరికి అక్కడున్న వాళ్ళంతా గాలిలేక స్థంభించిపోతారు,

అందులో వర్ణించిన ఐదుగురు పాత్రలు తమవంటివేనని ఎవరికి వారు పోల్చుకున్నారు,

కాని దొంగలకు తేలు కుట్టినట్లు ఒక్కరూ నోరు విప్పలేదు.

కాని వారి వెంటే వున్న డ్రైవరు గోవిందం తన పాత్రని అర్థం చేసుకుని పట్టరాని కోపంతో పళ్ళు కొరుకుతూ "రండి త్వరగా వెళదాం" అన్నాడు.

అంతలో ఆ షాపులోనికి నూతన వ్యక్తులెవరో రావడం వలన ఆ షాపు నుండి లేచి కారులో జేరగిల బడ్డాడు.

అంతా ప్రక్క అరుగు మీద వుండి వింటూ వున్న రాజు ఒక్కసారి ఆశ్చర్యానందాల్ని పొందాడు,

ఎన్నో ఏళ్ళ క్రితం తను వ్రాసిన ఆ నాటకాన్ని తన మిత్రుడు రవి వాళ్ళ పూ రెళుతూ తీసుకుపోయి ఈ విధంగా నయినా ప్రచురణార్హం కలిగిస్తున్నందుకు ధన్యవాదా లర్పించాడు.

లేచి మిగిలిన వేరుసెనగ గింజల పొట్టు దులుపుకుంటున్నాడు,

అంతలోనే తోకాడించుకుంట నోటితో ఏదో పట్టుకు వచ్చింది కుక్క.

ఇంత క్రితం దారిలోపడి పారిచిపోయిన కాగితాల పైటు దాని నోట చూస్తూ చిరునవ్వుతో అందుకున్నాడు,

దాని కార్యతకు అభినందించి నాలుగు పొట్లు పీపు సవరించి జేబులో మిగిన్న నాలుగు పప్పు బద్దలు పెట్టాడు బహుమానంగా.

"అయ్యగో ఈ కుక్క కూడా వాడిదే. భలే జోరా" అనే మాటల్ని వినిపిస్తూ కారు పరుగెత్తింది.

రాజు నవ్వుకుంటూ మళ్లీ నడక సాగించాడు. వేమండగా నీకేం భయం? అనే ధీమా కలిగిస్తున్నట్లు వెంబడిస్తు వుంది కుక్క.

కుక్క పేరుకు అది వూరకుక్క…. అందరికీ అది చీదరింపే.


కారణం- జాతిదీ కాదు సీమది కాదు- జాగిలం, జోణంగీ అసలేకాదు. ఎవరికీ పనికిరాని ఎంగిలి స్తరాకు లేరకు తినే వూరకుక్క.

నడుస్తూ- నడుస్తూనే అప్పుడప్పుడు వెనక్కు తిరిగి తనతో వస్తున్న కుక్కను చూసి సంతృప్తి చెందాడు.

ధర్మరాజు భార్యాసమేతంగా తన సర్వస్వాన్నీ తమ్ముళ్లీ, వదిలి మహా ప్రస్థాన యాత్ర చేస్తున్నప్పుడు వెంటాడిన కుక్క గుర్తుకొచ్చింది.

అనేక రకాల ఆలోచనలు మనసులో మెదుల్తున్నాయ్.

తనవంటి జీవితంలాంటిదే ఈ కుక్క జీవితం. తనవద్దే ఎప్పుడూ పడుకుంటుంది. తనతోనే తిరుగుతుంది. అంతే. అప్పుడప్పుడు చుట్టుప్రక్కల అమ్మలక్కలు ఏ శుభకార్యాలకో-దాని మెళ్ళో ఆబుకట్టి నముపూ అదీ రాసి, ఆ పూట వస్తుగా భోజనం పెడతారు.




ఒక్కొక్కప్పుడు ఏ పిల్లో. ఎటుకో వాళ్ళ ఆహారాన్ని అఖరుచేసిన పాపానికి దీని నడుం విరిగేవరకూ గట్టిగా చావగొట్టి గాని పూరుకోరు. అదీ దాని సంగతి.

ఇక తన చరిత్ర సత్యాన్ని ఎంత మెడ కోసుకున్నట్లు చెప్పినా అంతా గారడీ అనే లోకం అనగలదు.

వెనుక బాగా బ్రతికినరోజులు తలపు కొస్తున్నాయ్….

తనెన్ని ఆదర్శాల్లో మునిగినా అనిమానించి పోషించిన తండ్రి తలపుకొచ్చాడు. ఆ శక్తి నివ్వగలిగిన ఆయనకు అంజలి ఘటించాడు. మళ్లీ ఆలోచిస్తున్నాడు.

ఎంతమందినో అభిమానించాడు. ఆదరించాడు-మనసిచ్చి ప్రవర్తించాడు. కాని ఎవరి అభినందనా పొందలేని జీవితమైంది తనది అంతే.

తన ఎంగిలి అన్నం తిన్న విశ్వాసం గల కుక్క ఒక్కటే తనకు తెలిసిందనుకున్నాడు….దానికి లోకం లోతుల్ని చదివి, అర్థం చేసుకున్న తత్వసారాంశం, బోధించాలని తన కారాటం. మరి కాని….భాష తెలియని కుక్కకేం తెలుస్తుంది. ఆ భావం.

వెన్ను సవరిస్తే తోకాడించి. మూలుగుతూ కడుపు చూపిస్తుంది. విస్తుపోయి నిట్టూరుస్తాడు రాజు అంతే….

నడుస్తున్నాడింకా అలానే—

కొంతదూరం పోయింతర్వాత, తను రోజులో మూడుపంతుల కాలం మజిలీ చేసే పార్కు కనిపించింది.

రకరకాల పూలచెట్లనీ-సర్వీ చెట్లనీ…. ఎదుగుతూ వుండగా కత్తిరించి మానవ మాత్రుల అందంకోసం అమర్చబడిన వరుసల వలయాలు దాటి లోనకు వెళ్తున్నాడు.

ఎదురుగా వున్న పెద్ద వెదురు చెట్ల గుబురు ప్రక్క కొంతమంది గుమిగూడి ఏదో చర్చించుకుంటున్నారు.

"చూశారా పంతులు గారూ? మమ్మల్నింకా ఇలానే, పేపర్లలోనూ పత్రికల్లోనూ మాపనుల్నివిమర్శిస్తూ లేనిపోనియ్ కల్పించి ఎలా మీ తమ్ముడు వ్రాస్తూ వున్నాడో చూశారా? మేమంతా బూర్జువా వాళ్ళం అట చూడండి" అంటూ రచయిత వూరూ, పేరూ లేని ఓ పత్రికను మధ్య వున్నాయన మీదకు విసిరేశారు,

రాజు ఆశ్చర్యంతో పరకాయించి

చూశాడు. వాళ్ళంతా ఆయినవాళ్లూ స్నేహితులూను. మధ్యనే వుండి తీర్పు తీస్తున్నది తన అన్నగారే, నిజంగా ఏ …ళ రామన్నో రాసిన దానికా తనపై నేరం

అంతలోనే తనని గుర్తించి …రు పరుగెత్తుకుంటూ వచ్చి "ఇడుగో …నే వచ్చాడు చూడండి" అంటూ పట్టి …ని లాక్కెళ్ళారు.

ఒక్కసారి అన్నగారు ఆగ్రహంతో లేచి "ఏరా వెధవా? ఏమిటీ అవ…రం నువ్వూనూ? ఇలా తయారయ్యావ్ మా పరువు ఇలా ఇంకా తీయకపోతే ఎం…లోనైనా పడి చావరాదూ? ఎందుకీ …ద్రష్టపు బ్రతుకు? చావువెధవా!" అని …ట్టు పట్టుకుని ఈడ్చి ఈడ్చి తన్నాడు....

చిత్రంలా అందరూ చూస్తూ ని…డిన వాళ్ళమీదకు భయంకరంగా మొరు…తూ దూకింది కుక్క.

'పిచ్చికుక్క బాబోయ్' అని …ప్పుకున్నారంతా.

కాని బాడితి కర్ర పుచ్చుకున్న ఒకతను బలంగా కొట్టేసరికి - దెబ్బతిన్నా ఒదలక, అతని కాలిపిక్క కరిచి రాజు ధగ్గరగా ఆ కుక్క బాధతో క్రింద పడి మూలిగింది గిలగిల తన్నుకుంటూ

ఉక్రోషంతో ఆ రాక్షసుడు మళ్ళీ కట్టె నెత్తాడు బలంగా.

మూర్ఖుల మూలంగా బాధపడుతున్న ఆ అమాయకమైన కుక్క మూలుగు రాజు సర్వనరాల్లోకీ ఇంజక్షన్‌లా ఎక్కింది.

బక్కచిక్కిన ఆ సన్నని రాజు రెండు చేతులూ ఇనుప వూచల్లా తయారై కట్టె పట్టుకున్న అతని అంత బలిష్ఠమైన చేతుల్నీ మెలితిప్పాయ్.

రాజు అతని క్రిందపడిన కర్ర పట్టుకుని హూంకరించాడు.

అన్నయ్య మాత్రం సాహసించి "పోనీ నన్నే చంపెయ్యరాదూ? …పెద్ద మనుషుల్నెందుకు బాధిస్తావ్?" అ…టంతలోనే "వీడు పిచ్చాడు అందర్నీ చంపేస్తున్నాడు రండి" అని కేకలువేస్తూ అక్కడ చేరిన వాళ్ళను పురికొల్పారు.

నాల్గువైపులనుండీ రాళ్ళ వర్షం కురిసింది. క్రిందపడి నెత్తురు కారుతున్న రాజుని లేపనెత్తి ఒకతను "వూరుకోండి నేను స్టేషనులో వప్పచెప్పి, పిచ్చాసుపత్రిలో జాయిన్ చేయిస్తాను" అంటూ కారులో తీసుకుపోయాడు.

కుంచెం స్పృహలోవున్న రాజు, ఇతను విలాసినులను కారులో షికారు తిప్పే డ్రైవర్ గోవిందమేనని పసిగట్టాడు.

ఒక పెద్ద తుఫాను వచ్చి, వెలిసిం తర్వాత ఎవరి దారినవారు వెళ్ళిపోయిన విధంగా అక్కడున్న వాళ్ళంతా సర్దుకున్నారు.

ఇంక అసహాయంగా దిక్కులేక కొన ఊపిరితో గిజ గిజ తన్నుకుంటూ, మూలుగుతున్న అమాయకమైన కుక్క - మరియు రాజు అన్నాగారు మాత్రమే, అక్కడ మిగిలిందల్లా.

అంతవరకూ జరిగిన విశేషమంతా అదో చిత్రంలా తోచి విస్తుపోయి నడుస్తూ ఆలోచిస్తున్నాడు,

రాజు— చిన్నతనంనుండి తనెంతో ప్రేమించిన రాజు....

పసితనంలో ఎంతో అభివృద్ధి చెందిన, అతని తెలివితేటలూ, అతని విజ్ఞానమూ, ధర్మప్రచారక దీక్ష, వేదాంత వాదనాశక్తి చూపి, ఎంతోమంది, తను అనుభవాల్లో తలలు నెరిసిన పెద్దలు, నాన్నగారి వద్ద కొచ్చి రాజుతో వాదిస్తూ ఎంతో మెచ్చుకునేవారు.

ప్రస్తుత పరిస్థితుల్లో సంపాదన చాలా ముఖ్య సమస్యే అయినా, నాన్నగారు కూడా, ఆధ్యాత్మిక చింతగలవారవడం చేత, తమ్ముని విషయంలో అతనేవిధంగా ప్రవర్తించినా కూడా అడ్డు రాదలచలేదు. చివరికి ఆయన స్వర్గస్థులవుతూ తనను దగ్గరకుపిలిచి రాజు విషయంలో ఎలాంటి జోక్యం విరుద్ధంగా తీసుకోవద్దని చెప్పి పోయారు.

ఏ కారణంచేతనయినా గానీ, రాజు పాత పద్ధతుల్లో ఏ మాత్రం మార్పు రాలేదు.

అనేకమంది బాధలను తప్పించడానికే తనలాంటివాళ్ళిలా తయారవడానికి అవకాశ మవుతుందని పెద్ద పిచ్చితో తనతో వంతపాడే వాళ్ళు, ఒక్కరూ లేకున్నా ఆ మహోద్యమ, ప్రయత్నం మాత్రం మానేవాడు కాదు.

దుర్మార్గాల్నీ, అధర్మాల్నీ హింసలను అణగద్రొక్కాలంటూ రచనలు రాసేవాడు. నాటకాలేసేవాడు. ఉపన్యాసాలు చేసేవాడు. ప్రేక్షకులుగా ఆఖరికి నలుగురున్నా సరే కార్యక్రమం జరిగి రికార్డు కాబడేది....అదీ అతని ఆయుధం....

ఇక అమ్మేసిన పాత కొంప బాపతు రాజు వాటా కొచ్చిన నాలుగువేల రూపాయలూ అమ్మ పోయవలన యివ్వడం అందుకు మరికొంత బలమైంది.

పాపం అమ్మ రాజుతో— "ఏదయినా వ్యాపారం చేసుకునయినా బాగుపడమని ఏడ్చింది.

"అమ్మా నీవు ధన్యురాలవు....ఎంతో మందికి పరివర్తనం చెందించగల మార్గాలకు ఈ ధనం ఉపయోగపడుతుంది...అలా నీ కొడుకు రాజు ద్వారా ఐనందుకు ఏంతో గర్వించే రోజు వస్తుంది. ప్రతి తల్లీ నీ విధంగా తమకొడుకుల్ని లోకం కోసం ఐ చేయించడానికి నిన్ను ఆదర్శంగా తీసుకుంటారు...అమ్మా....ఆ స్వర్గానందంలో ఆత్మనే అంకితం చేసే సద్భాంగ్యాంకల నీ కుమారుణ్ణి దీవించమ్మా—"

అవే - కవిత్వం చెపుతున్నట్లు ఆశుధారగా రాజు అమ్మ ఒళ్లో చుట్టుకుని అన్న మాటలు....

"నాన్నా రాజూ.........ఎక్కడున్నా దివ్యంగా ఆనందించరా బాబూ'' అనే హృదయానికి హత్తుకుని ఆలింగనం చేసుకుంటూ, అమ్మ దీవించి పంపింది.

రాజు కూడా తన ఆదర్శం ఏ...గానే వుండి పోషిస్తానంటూ, అలానే ...యిన వాళ్ళపీ. తనమా, అమ్మమా కూడా ...వది లేప చేస్తూ చేస్తున్నారు, ఏకాంత...

తగిన శ్రోమత వమకూర్చుకుని అమ్మ మేక అమ్మలాంటి, యితరులపై ఆధార పడే అనేకమందిని స్వయం శక్తితో జీవించగలిగేలా తయారు చేస్తానంటూ అహర్నిశా తమ్ముడులె అవిరామసృష్టి చేస్తున్నాడు. మాటల్లోనూ పుస్తకాల్లోనూ కథల్లోనూ ఇదెంత గొప్ప విషయం అయినా, పిచ్చివాడి చేష్టలుగా లోకం అతణ్ణి బహిష్కరించింది.

సంఘంతో కలిపి వున్నంత వరకూ తాను అన్నగారైనా కూడా రాజును పూర్తిగా వెలివేయక తప్పింది కాదు.

అదేగాక ఏమిటో అన్నిలోంచే ఐ...యి వట్టు చిరిగిపోయిన దుస్తులు, పెరిగిపోయి జడలు కట్టిన దుబ్బులాంటి, జుట్టు — జొన్నలో, చోళ్ళో, ఇంకా వీలయినంత తక్కువ ఖర్చో, ఐన ఆహారం ... ప్రతీ మురికి సందులలోనూ విహారం.

అంతేగాక రౌడీలు మొదలు, ఏవో వాళ్ళ బాధల్ని ఆధారం చేసుకుని ...త్రులుగా నటిస్తూ! తిరిగే ప్రతి మోసగాళ్ళకీ కూడా - తానన్నివిధాలుగానూ సహాయం...

ఇలాచేసే వీడు తమ్ముడని చెప్పుకోవడంకూడా రాను రాను అసహ్యమైపోయింది. అందుకే రాజు తనకు ...రం కావడం....

తనతో తమ గౌరవాల్ని తీస్తున్నాడని అందరూ రాజుపై చేసిన ఫిర్యాదుల తన క్రోధం వచ్చింది కూడా అందుకే.

రక్తంకారేట్లు రాళ్లెట్టికొట్టి, దిక్కులేని వాడి వీలా - అసహాయునిలా - వాణ్ణి తీసుకెళ్తుంటే తను మాత్రంచూస్తూ నోరు మెదపలేంది అందుకే.

గౌరవం కోసం—

సంఘంలో తన క్కొంత పలుకుబడి కోసం ఇరా ఏం చేయకుండా ఉండిందీ అందుకే.



తప్పుని తప్పుగా బయట పెడితే ఘోరమా? ఇలాంటి ఈ విషయం వినహాయిస్తే భాస్కర ప్రకాశంలా వెలిగేరాజు విజ్ఞానం ముందు, వీళ్ళల్లో - ఈ పెద్ద మనుషులనబడే బుద్ధిమంతుల్లో నిలిచి గెలిచే వాళ్లొక్కరయినా వున్నారా?

లోపల్లోపలే ఒకరికంటె ఒకరు నిండు జీవాల్తో సహా సమాధిచేసేవాళ్ళే. కాని పైకంతా బుద్ధిమంతులు.

ఇవన్నీ ఆలోచిస్తూ తాము అద్దెకున్న ఇల్లు సమీపించాడు. ఐనా తమ్ముని విషయంలో జరిగిన సంఘటన మరుపురావడం లేదు.

అంత చిన్న దోషానికేనా? తన ముద్దు తమ్ముడ్ని ఒకి ఘోర రాక్షసుడ్ని వధించినట్లు ఈ మేకవన్నె పులుల్లాంటి బుద్ధిమంతులందరూ కలిపి హింసించారు,

ఎంత దారుణం? అయ్యో రాజూ!! అరుస్తూ పిచ్చెక్కిన వానిలా గొంతెత్తి తమ్ముని కోసం అతను విలపించాడు.

అమ్మ వింటే మరింత బెంగపడిపోతుందని, తమాయించుకుని కళ్ళ నీళ్ళు తుడుచుకుని ఇంట్లో ప్రవేశించాడు,

గడియారం తొమ్మిది గంటల్ని వినిపించింది, అరుగు ప్రక్కనే ఎవరిదోచాలా విలువయిన కారుంది. దాని ప్రక్కనే డ్రైవరు నిలబడి రక్షిస్తున్నా డెవర్నో!

తమ గదికంటే ముందరున్న వాటాలో అద్దెకున్నవాళ్ల రోజూ ప్రొద్దుగుంకేవరకూ లోకాభిరామాయణం చెప్పుకునేవారు, ఆ సోదిని వారించి రమ్మ ముక్తి కలిగే పురాణ కథలను వారితో చెపుతూ వుండేది-

కాని ఈ నాడెవరూ గుమిగూడి లేరు. రోజూ గుడ్డిగా వెలిగే లోపల చిన్న దీపం తమది మాత్రం యివతలే వుండి, లోనతను అద్దె గదిలో నుండి ఎవరిదో పెద్ద దీప కాంతి బయటకు వస్తోంది. ఇంటెల్లపాదీ తమ గది ముందు ఓ ప్రక్కగా గుమిగూడి గుసగుసలాడుతూ వున్నారు

ఏమిటో అని ఆత్రంగా వెళ్ళాడు.

"అడిగో మావాడూ వచ్చాడు. చూడ్రా నాయనా! మనబ్బాయి రాజు కోసం అట. ఈయనగారెవరో పనుందని వచ్చారిప్పుడే. అక్కడికి తీసుకు వెళ్ళి చూపించు బాబూ! అంటూ కుర్చీలో కూర్చున్న ఒకాయనను అమ్మ చూపించింది.

మళ్ళా ఇదేం కొంప మునిగే కేసో అని హడిలిపోయి "నమస్తే" అన్నాడు.

"నమస్తే! ఓహో వారన్నగారు మీరే కదూ? చిన్నప్పుడు రాజుతో ...సేవుంటారు. కాని మరిచేపోయారు, ఏడీ ఎక్కడున్నాడు? అలా వెళ్ళి మాట్లాడుదాం రండి...." అంటూ కారు వద్దకు తీసుకెళుతున్న ఆ అపరిచిత వ్యక్తి తనకు బాగా ఆశ్చర్యం కలిగించాడు.

ఉభయులూ కారులో కూర్చున్న తరువాత 'తమకు మా తమ్ముడు రాజుతో ఏం పనో శెలవిస్తారా?'' అంటూ ఆప్యాయంగా అడిగాడు.

ఆయన చాలా ఆత్రంతో చెప్తున్నాడు.

"రాజుతో చాలా ముఖ్యమైన విషయం మాట్లాడాలి. రాజు మీకు తమ్ముడైనందుకు నిజంగా మీరు అదృష్ట వంతులు, అతనిని "నీతి మంతులు" అనే వ్రాత ప్రతిని, ఫెయిర్‌కాపీ చేసి పత్రికకు ఇచ్చాను. అది ప్రింటింగ్ అవుతూ వుంది'' అలాగే ఇంత క్రితం అతని రెండు మూడు చిన్న కథల్ని పెద్ద పెద్ద నవలలుగా వ్రాసి పబ్లిష్ చేయించాను. కాని అంతకంటే

ముఖ్యమైన విషయం మరొకటి వుంది
రాజు చదువుకుంటూ వున్నప్పుడే
నేను మద్రాసు వెళ్ళిపోయాను, తర
వుత్తరాల్లో తప్ప అతడ్ని స్వయం
చూసి కనీసం పన్నెండు సంవత్స
లన్నా అవుతుంది. అప్పట్లో రాజు నే
ఎంతో కలిసి మెలిసి తిరిగేవాళ్ళం. రా
అమూల్య రచనల చిత్తుప్రతి ప్రతులన్నీ
నా వద్దే వుండిపోయాయ్. అతని వ
స్తత్వం తెలిసిన వాడ్నవడంచేత, న
ఫెయిర్ కాపీచేసి అసంపూర్తిని పూ
చేయమనేవాడు.

అతను వ్రాసిన పరాజయం అనే నవలను ఒక పెద్ద భాగ్యవంతుడూ, ప్రొడ్యూసరూ అయిన నామిత్రునికి చదివి విని పించేసరికి, ఎంతో ఆనందించాడు.



యదార్థమైన సంఘటనలతో, మం
అనుభవంగా వ్రాసిన దవడంచే
ప్రజలు బాగా అర్థం చేసుకుని మెచ్చు
కుంటారనీ, అది పిక్చరు తీస్తేనేగా
నిద్ర పోననీ అన్నాడు. అందుకు సంభా
షణలూ, పాటలూ నేనే వ్రాసి సినిమాక
సరిపడేలా తయారు చేశాను. దేశం
అంతటా అది విడుదలయింది! శత దినో
త్సవాలు చేసుకుంటోంది.

అక్కడి వాళ్ళంతా రాజును చాలా అభినందించారు. అతణ్ణి చూడందే సంతృప్తి పొందలేమంటే స్వయంగానే వచ్చాను,

రాజు వుత్తరాలు రాయడం మాత్రం వ్రాస్తాడు. కాని ఎడ్రసు అదీ తెలియ చేయడు. దానిపై ముద్రల్ని బట్టయినా, అతను వున్న వూరు తెలుసుకుందామను కుంటే రకరకాల ముద్రలుండేవి. దేశ సంచారం చేస్తున్నాడనుకునేవాణ్ణి కాని ఎలా కలుసుకునేది?

అసలు గ్రామం వెళ్ళి చూద్దామని ఈ వూరు వచ్చి మెయిన్ రోడ్‌లో వుండే మీ యిల్లు గుర్తుపటి కనుక్కున్నాను.

మీ యిట్లు అమ్మేశారనీ ఈ సందులో వున్నారనీ తెలిసింది. కాని ఇక్కడ రాజు అనే ఆ ఇంటి వారబ్బాయి ఏదీ అనడిగితే ఒక దరిద్రావతారాన్ని వర్ణించి చెప్పిఅతనే నన్నారు.

అతను వూళ్ళో ఎవరికీ సంబంధం లేకుండా, పిచ్చివానిలా తిరుగుతూ వుంటాడనీ, వాళ్ళన్నగారయిన మీరు ఈ సందులో వుంటారనీ చెప్పేసరికల్లా నిజంగా నాకు మతి పోయింది.

నా ప్రాణ మిత్రుడు దరిద్రుడు కాడు. ఆలాంటి పదివేల మందికి అతనికిప్పుడు దారి చూపించగల భిక్ష పెట్టే సామ్రాట్.

చెప్పండి అతణ్ణి అప్పులాళ్ళన్నా బాధిస్తూ వున్నా....లేక అతని గురించి మీరేమన్నా అప్పులు చేసి బాధపడుతున్నా.

పన్నెండు వేలు తెచ్చాను. అతని ఆనందం కోసం - అతని ఆశయాలు కోసం మంచినీరులా డబ్బు ఖర్చుపెడ తాను. చాలకపోతే టెలిగ్రాం ఇచ్చి తెప్పించగలను.

చెప్పండి రాజు ఎక్కడ? నా ప్రాణ మిత్రుడు రాజు ఎక్కడ? పన్నెండేళ్ళు అతని ఎడబాటును ఇంక సహించలేను. నా రాజెక్కడ?

ఇలా అంటూ విరామం లేకుండా ఇంత పెద్ద చరిత్ర,ప్రవాహంలా, ఏకధాటిగా చెప్పేసరికల్లా, రాజు అన్నగారు ఉక్కిరి బిక్కిరై మాట్లాడలేక, చిత్రప్రతిమలా కూర్చుని వింటూ నిర్ఘాంతపోయాడు.

రాజు అనంతమైన అదృష్టాన్ని ఆలోచిస్తూ వుంటే, ఆనందంతో పొంగిపొరలే కంటినీరు అవిరామంగా కారి ముఖం తడిసింది.

ఇంతవరకూ పరమ నీచాతి నీచంగా చూడబడుతున్న రాజు ఉన్నట్టుండి ఒక్కసారి హిమాలయశిఖరంవంటి ఉన్నత గౌరవస్థానానికి వెళ్ళడం, వింటూ తాను కలలు కంటున్నానేమో, అని భ్రమించాడు.

పన్నెండేళ్ళనుండి ఏకధాటిగా కఠినాతి కఠినంగా రాజు చేసిన తపస్సు నేడు ఫలించింది,

స్వయంవరాన్వేషణలో విజయలక్ష్మి వెతుక్కుంటూ, తనమాల ధరించే అర్హతగల రాజుకోసం నిరీక్షిస్తూ నిలుచుని వుంది.

ఆ ప్రచండ పట్టుదల గల రాజు ప్రతిభా, భాస్కర దివ్యతేజఃకణాల్లో అంతా మిణుగురుల కాంతిలా కనబడుతూ వుంది.

ఆ మహత్తరానుభూతులనుండి-''రాజు ఎక్కడ - నా ప్రాణమిత్రుడు రాజేడీ?'' అనే ప్రశ్నలు రాజు అన్నని మళ్ళీ జాగృతి చేశాడు. ఉలిక్కిపడి కళ్ళు నులుముకొని జాగ్రదావస్థకు వచ్చి చూస్తున్నాడు.

ఎదురుగా నిలబడి-రాజు మిత్రుడు రవి తన భుజాలు ఆత్రంతో వూపేస్తున్నాడు. ''రాజు ఎక్కడ?....రాజు ఎక్కడ?''....

అవును ఏం జవాబు చెప్పగలడతను? తన రక్త భాగస్థుడైన తమ్ముడు రాజు....

నేడు హీనాతి హీనంగా హింసిపబడి ఈ ప్రపంచపరిస్థితులకే - బహిష్కారంగా దూరమై — అసహ్యమైన వాతావరణం గల, పిచ్చాసుపత్రికి ఈ రాజు తగినవాడని నిర్ణయించారు నీతిమంతులు.

ఇలా అని ఎలా చెప్పగలడు? అయినా తమ్ముణ్ణి తీసుకెళ్ళిందెవరో కూడా తెలియ లేదు. ఎక్కడికని తిరగ్గలడు?—

కాని రాజునుతీసుకెళ్ళినవ్యక్తి స్టేసన్‌లో రిపోర్టు చేస్తాననడం మెరుపులా గుర్తుకొచ్చింది.

వెంటనే రవితో అన్నాడు. ''పదండి వెళదాం. స్టేషనులో వుండి వుంటాడు''. అన్నాడు. ఆశ్చర్యంతో రాజు మిత్రుడు ''రైల్వే స్టేషన్''-అన్నాడు. ఆశ్చర్యంతో 'కాదు పోలీస్‌స్టేషనుకి'వణుకుతూఅన్నాడు.

ఒక్కసారి తెల్లబోతూ-''ఆ అహింసా

మూ_ర్తి ఎవర్ని హిసించాడని రెష్ట
చేశారు? ఇంత హింసాకాండకు రకు
లెవరా బుద్ధిమంతులు?'' అంటూ రవి
ప్రశ్నించాడు.

ఖూనీ చేసి పట్టుబడివదొంగలా ెట్లా
డ్లేక, రాతి ప్రతిమలా అలానే ండి
పోయాడు. రాజు అన్నగారు.

''డ్రైవర్ పోలీస్ష్టేషన్‌కి వెంటనే కారు
పోనీయ్, త్వరగా ఏం ప్రమాదం రగ
బోతుందో వెళ్ళాలి. దారి చెప్ప డి''
అంటూ రవి అవగానే డ్రైవరు కారు ార్టు
చేశాడు.


ఇంతకుముందే, అరుగు ప్రక్క టికీ
నుండి, గుమ్మాలమాటుమంటీ, ఎ గో
కష్టపడి ఈ సంభాషణంతా వింటూ మ
తోనూ రాజు తల్లితోమా ఇంతకువ ందే'
రవి చెప్పిన విషయాలమట్టే, వాళ ంతా
కూడబలుక్కుని - తామందరిచేతా రవి
మృగంలా తరిమివేయబడిన సా న్య
రాజు యొక్క అదృష్టంముందు, తలః ని
తలలు దించి, సిగ్గుతో కుమిలిపోయా .

ఈ సువా_ర్త రాజా తల్లి చెవుల్లో ని
పించేసరికి ఆమె తన రాజునింతవ గా
కీ_ర్తినిచ్చిన అతని మిత్రుడు రవిని ళ్ళ
చూసి సంతృ_ప్తిపొందాలని, వృద్ధాప్య ో
వణుకుతూ తడబడే అడుగులు వేసుకు ూ
ఆనందంతో వచ్చింది పాపం.

కాని పెద్ద శబ్దంతో పోతున్న వ
చూస్తూ వుండిపోయింది.

అప్పటికే ఏదో హడావిడిగా పో సు
లతో ఎస్. ఐ. గారు హెచ్చరిస్తున్నా ు.

''అరె ఇంతవరకూ మీకు దొరకలే ?
ఎక్కడికి పారిపోతాడా పిచ్చివెధవ? కీ సు
సరిగా వెదికి వుండరు. తప్పక ఊ ః స
రాళ్లోనే తిరుగుతూ వుంటాడు. అం ా
వాడు మనల్ని మోసంచేసేటంత నేర్ప ?
రాజకీయపార్టీవాడా? మతోన్మాదా? అరితే వ
దొంగా? హంతకుడా? తాంత్రికుడా? క
మాంత్రికుడా? ఇలా ఏమీ కాని ఒక ి




సామాన్య దరిద్రుణ్ని, పైగా మతిలేనివాణ్ణి
అన్నీ కలిగిఉన్న మీరెలా పట్టుకోలేక
పోయారు? బుద్ధిమంతులు. వెళ్ళండి!
అప్పుడే అర్ధరాత్రవుతుంది. ఉదయం కాక
మునుపే మీరు పట్టుకుని తీరాలి?''

అనడం విని పోలీసులు మాట్లాడ
కుండానే, సాల్యూట్ చేసి వెళ్ళిపోయారు.

కారు దిగి అంతా వింటూ-నిశ్చేష్టులై
నమ్మకం చాలక, నిలబడి వున్న S. I.ని
తమ రాజు సంగతి అడిగారు,

ఎవరో ఒకతను కారులో బలవంతంగా
తీసుకువచ్చి-అతను రాజు అనే పిచ్చాడనీ
బుద్ధిమంతులందరిపైనా బూతుకధలువ్రాసి
అగౌరవంగా తిరగబడి కొడుతున్నాడని
ఈ విషయం తాను బుజువుచేయగలననీ
చెప్పి మాట్లాడుతూవుండగానే, కారునుండి
ఎలాగో తప్పించుకొని పారిపోయాడనీ,
అతనితో ఇతనూ కారులో వెనకాలే
వెంబడించాడనీ-ఈ విచిత్రకేసు రహస్యం
కోసం-ఈ పిచ్చివానితో ప్రజలకు ఏ ఉప
ద్రవం కలగకుండా వుండడం కోసం—
అప్పటినుంచీ ఇలా గాలిస్తూనే వున్నామనీ

ఆ వెళ్ళిన యిరువురూ కూడా దొరకలేద
నీను, చెప్పాడు, వింటూ వింటూ అలానే
నిలువునా యిరువురూ కూలబడిపోయారు
సోఫాలో.

అంతలో అక్కడున్న టెలిఫోను గణ
గణ మ్రోగడంతో వారికి తెలివి వచ్చింది.

S. I వెంటనే రిసీవరందుకుని
మాట్లాడుతున్నాడు.

''హల్లో!''

''........''

''ఏదీ ఆ పార్కుపక్కన రోడ్డుపైన
పడున్నాడా?''

''........''

''అతను రాజు అనే పిచ్చివాడేనా?''

''........''

''ఓ యస్! ఇప్పుడే వస్తున్నా!''

''........''

''ఆ! ఆ! వెరీ గుడ్‌లక్! — ఓకే''
యస్. ఐ. రిసీవరు యధాప్రకారం పెట్ట
గానే రాజు మిత్రుడు రవి వెంటనే ''రండి
మన కారులోనే వెళ్దాం'' అంటూ
లేచాడు. ముగ్గురూ కూర్చొనగానే కారు

బయలుదేరింది.

కొన్ని నిముషాల్లో యస్. ఐ. చూపిన దారిగుండా పోతూ. పోలీసులచే అదలింప బడుతూ గుమిగూడిన జనంవద్ద కెళ్ళి కారాపు చేశాడు డ్రైవర్.

వెంటనే దిగిచూసి ముగ్గురూ స్థంభించి పోయారు....

ఆ భాగం అంతా బలవంతంగా దూసుకుపోయిన కారుగుర్తులు స్పష్టంగా కనిపిస్తూ వున్నాయి.

స్పృహలేక పడిపోయి వున్నాడు రాజు. రాజు కాళ్ళదగ్గిరగా పడుకుని మూలుగుతూ వుంది కుక్క.

బాగా పరకాయించి చూస్తూ యస్. ఐ. అంటున్నాడు ఆశ్చర్యంగా "అరె ఇతణ్ణి నేను బాగా ఎరుగుదును. పాపం చాలా మంచివాడు — నిష్కపటి. అనేకసార్లు దొంగల ముఠాల వాళ్లు దాగిన నిగూఢ ప్రదేశాలూ సారాబట్టీలు పెట్టే రహస్య ప్రాంతాలూ, వ్యభిచార గృహాలూ, జూదా లాడే శిథిలాలయాలు ఇలాంటి వెన్నో తెలిసికొని నా వద్దకు వచ్చి మరీ, తెలిపి నాకెంతో సాయం చేసేవాడు. అలా అన్నీ నిజంగా జరుగుతూనే వుండేవి. ఆఖరికి తన పేరుకూడా బైట పెట్టుకోని నిస్వార్థ జీవి....పాపం ఏ బుద్ధిమంతులో ఈ పుణ్యా నికి ఒడిగట్టుకున్నారు. అంటూ అతణ్ణి పరీక్షిస్తూ "నాడింకా ఆడుతూనే వుంది. హాస్పటల్‌కి వెల్దాం పదండి" అన్నాడు.

వెంటనే రాజు అన్నగారూ రవీ కలిసి రాజుని కారులో చేర్చి బయబదేరారు.

డ్రైవరు యస్. ఐ. చూపిస్తున్న మార్గాన్ని వేగంగా పోతూ హాస్పటల్‌వద్ద ఆపాడు కారు. అందరూ దిగి రాజుని మోసుకుంటూ లోనికెళ్ళారు.

యస్. ఐ. వెళ్ళి అంతా వివరించగానే డాక్టరు రాజుని పరీక్షించాడు.

కొంతసేపటికి "మెదడుకి బలమైన దెబ్బ తగిలిందనీ, ఖరీదైన మందులు వాడినా కష్టసాధ్యం" అన్నాడు.

రవి దిగ్గునలేస్తూ "రాజు ఆనందం కోసం ఏమైనా చేయండి 12 వేలు తెచ్చాను"అన్నా డాత్రంగా.

డాక్టరు ఆల్‌రైట్ ప్రైచేద్దాం అంటూ స్ట్రెక్చర్‌పై నున్న రాజుతో లోనికి వెళ్ళాడు.

రవి-రాజు అన్నగారితో "మీరిక్కడే వుండండి రాజుని చూడాలని మావాళ్లెంతో పాపం ఆదుర్దాపడ్డారు. దగ్గర్లో బోట్‌డోర్లో ఉన్నవాళ్ళకి వైరిచ్చివస్తాను"అంటూ యస్. ఐ. గారితో కూడా శెలవు తీసుకున్నాడు.

యస్. ఐ. ఆ కారు విషయం గురించి ఫోనులో మాట్లాడడానికి ప్రక్కకివెళ్ళాడు

కొంతసేపటికి యస్. ఐ. రవి యిరు వురూ వచ్చి రాజు అన్నతోపాటు ఎదురుగా వున్న గడియారంకేసి చూస్తూ నిరీక్షిస్తు న్నారు వర్తమానం....

ఆ గడియారం ఎంత సున్నితంగా శబ్దంచేస్తున్నా మృత్యు స్వరూప భయం కర విషభవిష్యత్తు ధ్వనించేట్లు గుండెలు బద్దలుచేస్తూ వుంది వాళ్ళని.

ఐనా నిర్విచారంగా తన విజయఘంటా నినాదాన్ని ప్రతిగంటకూ వినిపిస్తూ వుందా గడియారం.

భాస్కరోదయమైంది. అప్పటికి ముచ్చె మటలు కార్చుకుంటూ ఇవతలి కొచ్చాడు డాక్టర్.

మహా ఆత్రంతో ఒక్కసారి ముగ్గురూ అయన్ను వీక్షించారు.

"చాలా కష్టంతో ఆపరేషన్ చేసిం తర్వాత కాస్త మన స్పృహలోకివచ్చాడు. కాని ఎవరితోనూ మాట్లాడలేదు" అనే సరికి నిజంగా మా పాలిట దేవతలు అంటూ కొన్నివందల రూపాయలనోట్లు డాక్టర్ ముదకు, రవి ఆనందోద్రేకంలో పువ్వుల్లా వెదజిమ్మాడు.

డాక్టర్ నవ్వుతూ విశ్రాంతి కోసం లోనికి వెళ్ళాడు.అప్పుడే నర్స్‌తో స్ట్రెక్చర్ మీదనుంచి లోనకు తీసుకువెళ్తున్నారు రాజును.

బాధగా బెడ్‌పై రాజు మెల్లిగా కళ్ళు తెరిచాడు. సిగ్గుపడిపోయిన అన్నగార్నీ-ఆశయాలకు అండగా నిల్చిన అధికారి యస్. ఐ.ని, తనకేమైనా చేయగల ప్రాణ మిత్రుడు రవినీ చూస్తూ కన్నీళ్ల కార్చాడు కృతజ్ఞతగా.

తన జేబులో ఇంకా కుక్కబడే వున్న కాగితాలు బొత్తి తీసి రవి కందిస్తూ మిగి లిన వైరుకోసం ఖంగారుగా తడుము కున్నాడు.

అది లేనందువల్ల రాజు కన్నీరు కార్చడం చూసి, రవి వెంటనే — రండి తీసుకువద్దం. అర్ధంకాని ఆ అమూల్యమైన పై లెవరూ తీసుకోలేరు కూడా! అక్కడే వుండివుంటుంది పదండి"అంటూ అన్న గారితో కలిసి కారులో వెళ్ళాడు.

యస్. ఐ. కూడా మళ్లీ వస్తానని వెళ్ళి పోయాడు.

—ఏవేవో ఆలోచనలతో గల మహ త్తరానుభూతులతో మనస్సు నిండడం వలన మెదడు మళ్లీ చలించి బాధపడ్డాడు.

నర్సూ డాక్టరూ మళ్ళీ శ్రమిస్తున్నారు. చాలాసేపటికి కళ్ళు తెరిచి చూశాడు రాజు.

తన ప్రాణమిత్రుడు రవి తన చిత్తు కాగితాల పై లందిస్తున్నాడు.

కొంచెందూరంలో తన అన్న గారు మాత్రం మూలుగుతున్న కుక్కని ఎత్తు కుని నిల్చున్నాడు దీనంగా.

ఒక్కసారిగా, తన ప్రియతమ మైన కుక్కకోసం రాజు చేతులు అకస్మాత్తుగా లేచాయి.

రాజును బెడ్‌మీద చూడగానే, కొన వూపిరితో వున్నా ఎక్కడలేని బలంతో తోక వూపుకుంటూ గారంగా మూలిగి, రాజు అన్నగారి చేతిలోంచి ఆ కుక్క ఎగిరి దూకింది.

ఎంతో గాఢంగా హృదయంపై హత్తు

కున్నాడు రాజా.

ఆ మైత్రీయత్వపు బాహుబంధంలో బుద్ధిమంతుల దృష్టిలో ఎందుకూ పనికి రాని ఆ బుద్ధిగల కుక్క హృదయం — ఎంతటి వాళ్ళకీ దొరకని ఆ రాజు హృదయంలో కలిసి లీనంచెందింది.

చేతిమన్న పైకి ఆప్యాయంగ రవికి మళ్లీ అందిచ్చాడు —పీడ కనబడకుండా- ఏకాయేగా అప్పుడే ఆకాశంనుండి భాస్కరుని ప్రచండ ప్రజ్వలిత కిరణాలు ప్రజలందరికీ సమానంగా పంచిపెట్టబడుతున్నాయి.

ఇంతలో ఎక్కణ్ణుంచి ఎలా తెలుసుకున్నారో మొత్తంమీద ఆ వూరి మూడు వంతుల జనం బిలబిలమంటూ ఆ హాస్పటల్ చుట్టుముట్టారు.

రవి వెళ్ళి చూడబోయేసరికి గుసగా ఏంకెట్టెబడిన విలువైన కార్ల నుండి ప్రఖ్యాత సినీనటకులూ ప్రొడ్యూసర్లు తీవిగా దిగివస్తున్నారు.

వాళ్ళను చూస్తూ జన ప్రవాహ తరంగాల్లా ఉత్సాహంతో ముందు వెనకలకు ఊగుతోంది.

ఒక్కొక్కళ్ళనీ ఆహ్వానిస్తూ రాజు మిత్రుడు రవి లోనకు తీసుకువెళ్ళి పరిచయం చేస్తున్నాడు రాజుకు.

ఎంతో నిశ్చలంగా చూస్తూ ఆ దివ్యానుభూతి స్థితిలో తన వద్దకు వస్తున్న అందరినీ ఆకళింపు చేసుకుంటున్నాడు....

తానిన్నాళ్ళూ కనిన కలల ఫలింకాయి. భాధల్ని దూరం చేసే ఆదర్శం కలిగి, తన కన్నివిధాలా అండ దండలుగా నిల్చిన ప్రియమిత్రుడు రవిని మనసులో అభినందించుకున్నాడు.

ఆనందం అందుతున్నా, అర్థంకాక అందుకోలేని రాతి బొమ్మలన కొలిచే మూర్ఖ మానవులకోసం, జాలితో అతని కళ్ళల్లోనుండి మళ్లీ నీళ్ళు కారాయి....

ఆలోచిస్తూనే తన దేహానికి గాఢంగా హత్తుకుపోయిన తన ప్రియమైన కుక్క దేహం అమితానందంగా నిమురుతున్నాడు.

బ్రహ్మాండం తల క్రిందులయినా, మన ఆ ఆశయం నెరవేర్చడమే నా జీవితం సుమా. అనే మొండిపట్టు పట్టిన తన లాంటి ప్రచండ గంభీర హృదయం గల మిత్రుడు రవి హసాన్ని తన హస్తంపై పెనవేసుకుంటూ అపూర్వమైత్రికిగర్వంతో సంతృప్తి చెందాడు.

ప్రభుత్వ పరివారంకూడా అపలేనంత జనం బయట చేరి చేస్తున్న ఆందోళన వింటూ నవ్వుకున్నాడు.

ఏ జీవినీ బ్రతికినంతకాలం గుర్తించక చివరి క్షణాల్లోనే గుర్తించి అప్పుడు మాత్రం లోకం మెప్పుకోసం వేలం వెర్రిగా బ్రహ్మరథాలు పట్టే బుద్ధిమంతుల్ని తలచి నిట్టూర్పులు విడిచాడు.

ఆత్మ ప్రబోధితమైన ఆదర్శం కల ప్రతివారికీ ఫలితం కలదనే ఉదాహరణగా తన జీవితం ధన్యమైం దనుకున్నాడు.

ప్రజల్లో అనేక రకాలుగా పేరొందిన ప్రముఖులంతా ఒక్కొక్కరే తనముందుకు వచ్చి కొందరి అనాధులకు కొన్ని రోజుల వరకైనా సరిపడే ఆహారం ఖరీదు గల అమూల్యమైన పూల మాలలు మెడలో వస్తుంటే అడ్డుపరచలేని అస్వస్థపై సందుకు విచారించాడు.

"అమ్మ వస్తుందిరా, రాజూ ఇటు చూడు' అంటూ అన్నగారనడం విన్నాడు రాజు.

చాలామంది ఆడవాళ్ళగుంపుతో కూడి వస్తూంది.

అరవైయేళ్ళ పైబడి వృద్ధత్వం కలిగి ఎక్కడికీ వెళ్ళలేని, నీరసస్థితిలో వున్న - అమె తనకోసం రాగలడం చూస్తున్నాడు ఆనందంతో.

ఆమెను చూడలేని అసమర్థుడని లోకం అనే మాటను తప్పించుకున్నందుకు సంతసించాడు.

నిమ్మదిగా నడుస్తూ తానున్న మేడ మీదకు వస్తూవుంది.

ఆనాడు అమ్మతో తానన్న వాక్యాలు సత్యమైనాయి. ఆ ఆమూల్యానందంలో అవి రామంగా కారే ఆనందాశ్రువులతో. కళ్ళు దివ్యోద్వేగంలో భాస్వరంలా మెరిసి ఆమె నాహ్వానిస్తూ అలాగేవుండి పోయాయ్

ఇంకా లాంఛన ప్రాయంగా వేయబడుతున్న పూలదండలు రాజును కప్పి వేస్తున్నాయ్.

అనేకమంది చేతుల్లోని కెమేరాల ఫ్లాష్ లైట్లు మిణుమిట్లు గొలిపేలా ఒక్కుమ్మడిగా వెలిగిపోయాయ్.

"బాబూ రాజూ...." దగ్గరకు వచ్చి ఆప్యాయంగా రాజుచేకు లూపి పలకరించింది అమ్మ.

"అతని చేతులనుండి కుక్క దేహం జారి క్రిందపడింది. ఆ కదలింపుకు మెడలోని పూలమాల లూగి రామం తల ప్రక్కగా వాలిపోయింది.

ఎప్పుడో తనకోసం వేచివున్న ఆ శ్వానం ఆత్మతోరాజు ఆత్మ చేరిపోయింది.

ఉన్నట్టుండి మహదాశ్చర్యంగా చూస్తూ భయంతో ఆ పరిసరాలు దద్దరిల్లేటట్లు కేక వేసిందామె.

తారస్థాయిలో కలిపి తన రాజు కోసం పిలిచిన ఆమె స్వరం - ఆమె హృదయాన్నీ మనస్సునీ - భిన్నం చేసింది .... ప్రపంచానికే అర్థంకాని పిచ్చిదయిపోయిందామె.

రాజు అన్నమాటల్లోని సత్యం ఆమె పిడుగుల్లా గర్జిస్తూంది.

'రాజు - మా రాజు మీకేం చేశాడని ఇలా చేశారు? మీరేనా బుద్ధిమంతులు?''

అలా ఆమె ప్రజలకేసి వేసిన ప్రశ్నకు వాతావరణం స్థంభించిపోయింది.

ఆ మౌనాని కామె ఉద్రిక్తమై పరుగిడి మెట్లు దాటి పడిపోయింది.

ఆ బలమైన దెబ్బతిన్న దేహం నుండి ఆమె అంతరాత్మ కూడా ఈ బుద్ధిమంతుల లోకాన్నొదిలిన, రాజుతో చేరిపోయింది.

అతని కిది విజయమో పరాజయమో ఏది ఏమైనా- శతదినోత్సవాలతో విజయ విహారం మాత్రం చేసుకున్న దాతని "పరాజయం". *